క్లుప్తంగా

కర్ర సాము క్రీడాకారుడు సాంబయ్యకు సన్మానం



సాంబయ్యను సన్మానిస్తున్న కాపు సంఘం నేతలు

కాకినాడ రూరల్: అంతర్జాతీయ కర్ర సాము క్రీడాకారుడు గుంటూరు జిల్లా ఫిరంగిపురానికి చెందిన ఖరీదు సాంబయ్యను కాపు జేఏసీ, ఆంధ్ర కాపు సద్భావన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడలో శుభం కాపు కల్యాణ మండపంలో ఘనంగా సన్మానించారు. కార్తిక మాసంలో కాపు వన సమారాధన విజయవంతంగా జరగడంతో ఇందుకు సహకరించిన కమిటీ సభ్యులను రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. గుంటూరు నుంచి వచ్చిన సాంబయ్యతో పాటు పలువురిని సన్మానించారు. కార్యక్రమంలో కాపు సంఘాల కో ఆర్డినేటర్ కేవీఆర్ నాయుడు, బసవా ప్రభాకరరావు, సిద్దు నూకరాజు, సేతు మాధవరావు, చిట్నీడి సత్యనారాయణ, సలాది సత్యనారాయణమూర్తి, గంగిరెడ్డి వెంకట రమణమూర్తి, తిరుమలశెట్టి మురళీ శ్రీనివాస్, తిరుమలరావు, గొల్లపల్లి లక్ష్మణరావు, బిందాన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన అవసరం



మహిళా చట్టాలపై టీటీడీసీ నుంచి నిర్వహించిన అవగాహన ర్యాలీ

సామర్లకోట: బాలికలు, మహిళలు వారి కోసం ఉన్న మహిళా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా జాబ్ మేనేజరు కిరణ్, హెడ్ కానిస్టేబుల్ రాజు అన్నారు. మంగళవారం స్థానిక శిక్షణ సాంకేతిక అభివృద్ధి కేంద్రం (టీటీడీసీ)లో ఇంగ్లిషు స్పీకింగ్ కోర్సు, కంప్యూటర్ శిక్షణ పొందుతున్న విద్యార్థులకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణకు అనేక చట్టాలను అమలు లోనికి తీసుకువచ్చిందన్నారు. బాలికలకు విద్యా హక్కు చట్టం, బాల్య వివాహాల నిషేధం, వరకట్న నిషేధం, గృహ హింస, ఆకతాయిల వేధింపుల నుంచి రక్షణ పొందే విధానంపై అవగాహన కల్పించారు. ఈ మేరకు టీటీడీసీ నుంచి ర్యాలీ నిర్వహించారు.

పండు చదువు బాధ్యత 'చేయూత'దే



బొండు పండుకు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందిస్తున్న రవికుమార్ తదితరులు

బోట్‌క్లబ్: ఉప్పాడ గ్రామానికి చెందిన బొండు పండు చదువు బాధ్యత తాను చూసుకొంటానని చేయూత సంస్థ వ్యవస్థాపకుడు రవికుమార్ అన్నారు. ఇటీవల బొండు పండు చెల్లి గుండె సంబంధ వ్యాధితో మరణించింది. నిరుపేద కుటుంబం కావడంతో వారిని ఆదుకొనేందుకు ముందుకు వచ్చిన రవికుమార్ అతని చదువు నిమిత్తం బ్యాంక్‌లో రూ.70 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఆ డిపాజిట్ బాండ్‌ను చేయూత వైద్య విభాగం సలహాదారు త్రిమూర్తులు రాయుడు మంగళవారం రోటరీ భవన్‌లో అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ బ్లడ్‌బ్యాంక్ చైర్మన్ ఉదయభాను, సెక్రటరీ మాచారెడ్డి, సభ్యులు నేతి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

హుండీల లెక్కింపు



హుండీ ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

బోట్‌క్లబ్: స్థానిక టూటౌన్‌లోని నూకాలమ్మ తల్లి ఆలయంలో హుండీలను మంగళవారం దేవదాయశాఖ అధికారుల సమక్షంలో లెక్కించారు. ఏడు నెలల వ్యవధికి రూ.5.44 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈఓ ఉండవల్లి వీర్రాజు తెలిపారు. దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వడ్డి ఫణికుమార్ ఆధ్వర్యంలో హుండీలు లెక్కించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి రైల్వే ఉద్యోగుల సంఘం ఎన్నికలు

సామర్లకోట: రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నికలు బుధ, గురువారాల్లో నిర్వహిస్తున్నట్టు రైల్వే స్టేషన్ మేనేజరు ఎం.రమేష్ తెలిపారు. సామర్లకోటలో రైల్వే ఎంప్లాయీస్ యూనియన్, రైల్వే మజ్దూర్ యూనియన్లకు చెందిన అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సామర్లకోట రైల్వే పరిధిలో పని చేసే ఉద్యోగులు, కార్మికులు స్థానిక సీనియర్ సెక్షన్ ఇంజినీర్, పీవే కార్యాలయం వద్ద ఉన్న పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని చెప్పారు. రైల్వేలోని రెండు యూనియన్లకు చెందిన నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఖాతా సిద్ధం.. డబ్బులు వెయ్యండి!

- తపాలా అకౌంట్లు ప్రారంభించిన మహిళలు
- కూటమి నేతల ప్రచారంతో విశేష స్పందన
- కార్యాలయాల వద్ద చేంతాడంత క్యూలు
- నగదు బదిలీపై స్పష్టత లేని అధికారులు



ఖాతాల ప్రారంభానికి తపాలా కార్యాలయం వద్ద క్యూ కట్టిన ప్రజలు

బాలాజీచెరువు: ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమ పథకాలలో ప్రతి రూపాయి లబ్ధిదారుడి ఖాతాలో డీబీటీ (డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్సాక్షన్) విధానంలో జరుగుతుంది. ప్రభుత్వం నుంచి మంజురయ్యే ఏ సంక్షేమ పథకమైన లబ్ధిదారులకు నేరుగా అందాలంటే బ్యాంక్ ఖాతా బతికి ఉండాలి. కొందరికి రెండు, మూడు ఖాతాలు ఉండి వాటిలో వినియోగంలో లేకపోవడం పలు సమస్యలకు దారితీస్తోంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనినే గుర్తించి అర్హులకు సంక్షేమ పథకాలు చేరవేయడానికి ప్రతి బ్యాంక్ ఖాతాను సరిగా పనిచేసేలా చూడాలని భావిస్తోంది. వీలైనంత డిజిటల్ లావాదేవీలు జరిగేలా ప్రొత్సహించింది. దీంతో ప్రతి పైసాకు లెక్క ఉంటుందనేది ప్రధాన ఉద్దేశం. అలా జరిగినప్పుడే 18 ఏళ్లు నిండిన లబ్ధిదారుల ఖాతాలకు నవశకం బెనిఫిషరీ మేనేజ్‌మెంట్ పోర్టల్‌లో ప్రభుత్వం విడుదలచేసే సంక్షేమ నిధులు కచ్చితంగా అందుతాయనే భావనతో ప్రభుత్వం ఉంది. అయితే ఇటీవలే తపాలా కార్యాలయాలకు ఎన్నడు లేనంతగా రద్దీ ఏర్పడుతోంది. ముఖ్యంగా గత నెల రోజుల నుంచి మహిళలతో ఆయా కార్యాలయాలు నిండిపోతున్నాయి. దీనికి గల కారణం ఏమిటా అని ఆరా తీస్తే 18 ఏళ్లు పైబడిన మహిళందరికీ వ్యక్తిగత ఖాతాల్లో సీఎం చంద్రబాబు రూ.1500 జమ చేస్తారన్న విస్తృత ప్రచారంతో మహిళలు పోస్టాఫీసు వద్దకు పరుగులు తీస్తున్నారు. మొదట్లో అందరూ తేలిగ్గా తీసుకున్నా క్రమేణా ఖాతా తీసుకోకపోతే డబ్బులు రావేమోనన్న భయంతో ప్రతి మహిళా ఖాతా తీసుకోవడానికి పోస్టాఫీసుకు క్యూ కడుతున్నారు.

సూపర్ సిక్స్ పథకాలంటూ..

టీడీపీ కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలు ఒకొక్కటిగా అమలు చేస్తామంటూ కూటమి నేతలు పదేపదే చెబుతున్నారు. ఇందులో భాగంగా 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళ ఖాతాలో రూ.1500 జమ చేస్తారన్న ప్రచారాన్ని కూటమి నేతలు జనంలోకి తీసుకు వెళ్లారు. దీంతో మహిళలు ఆయా ఖాతాలు తెరిచేందుకు ఆతృతగా వెళ్తున్నారు.

నగదు ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఖాతా కోసం..

నగదు ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఖాతా కోసం మహిళలు తపాలా కేంద్రాలకు క్యూ కడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఐపీపీబీ(ఇండియన్ పోస్ట్‌పేమెంట్ బ్యాంక్)ఖాతాలో జమ అవుతాయి. ఇందులో ఖాతా తెరచినంత మాత్రాన లాభం లేదు. ఆధార్ లింక్ అయి సీడింగ్ కలిగి ఉండాలి.

బ్యాంకర్స్ సీడింగ్ చేయడం లేదనే ఆరోపణలు..

బ్యాంకర్లు ఖాతాలకు ఆధార్ లింక్ చేస్తున్నా సీడింగ్ చేయడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కారణంగానే మహిళలు తపాలాశాఖ ఇచ్చే ఐపీబీపీ ఖాతాలు తెరచేందుకు తరలివస్తున్నారు. ఇటీవలే బ్యాంక్ ఖాతాలకు ఆధార్ అనుసంధానం కానివారి జాబితా సచివాలయాల వారీగా విడుదల చేయగా ఒకొక్క సచివాలయం పరిధిలో 200 నుంచి 300 వరకూ అనుసంధానం కానివి ఉన్నాయి.

ఉన్నతాధికారుల స్పందన ఏదీ..

మహిళలకు రూ.1500 చొప్పున ఖాతాల్లో జమపై ఉన్నత అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే బ్యాంక్ ఖాతాలు ఉన్నవారు ఏ చేయ్యాలి? ఖాతాలు లేకపోతే ఏ బ్యాంక్ అయినా ఫర్వాలేదా? లేకపోతే పోస్టాఫీసుఖాతా తప్పనిసరిగా ఉండాలా? అన్న దానిపై స్పష్టత రావల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

ఐపీపీబీ ఖాతాలకు స్పందన



ప్రతి పోస్టాఫీసులో ఐపీపీబీ ఖాతా రూ.200 చెల్లిచే వారి పేరున ప్రారంభిస్తున్నాం. మహిళలే తమకు కావాలని ఖాతాలు ఓపెన్ చేసుకుంటున్నారు. అవసరమైన వారికి ఖాతాలు ప్రారంభిస్తున్నాము. నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ) మ్యాపింగ్‌లో ఆధార్ అనుసంధానం లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని నేపథ్యంలో పోస్టల్ శాఖ ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది.

– సీహెచ్ శ్రీనివాసరావు, పోస్టల్ సూపరింటెండెంట్, కాకినాడ

ఆధార్ సీడింగ్ తప్పనిసరి



ప్రతి సచివాలయం పరిధిలో వందల సంఖ్యలో ఖాతాలు వినియోగంలో లేనట్టుగా గుర్తించాం. కొందరికి రెండు, మూడు ఖాతాలు ఉండి వాటిలో ఏదో ఒక ఖాతా మాత్రమే వినియోగిస్తున్నారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునేటప్పుడు వినియోగంలో లేని ఖాతా నంబర్ ఇవ్వడం సమస్యగా మారింది. ప్రతి లబ్ధిదారుడు ఉన్న ఖాతాను సద్వినియోగం చేసుకోవాలి, లేకపోతే మూసివేయాలి.

– చందాల శ్రీ వెంకట ప్రసాద్, ఎల్‌డీఎం కాకినాడ

స్కౌట్స్, గైడ్స్ నూతన శాఖ ఏర్పాటు



నూతనంగా ఏర్పాటైన స్కౌట్స్ అండ్ గైడ్స్ శాఖ

కాకినాడ సిటీ: జిల్లా పరిషత్ ఓరియెంటల్ హైస్కూల్ ఆధ్వర్యంలో కాకినాడ పట్టణంలో గైడ్స్ నూతన శాఖ ఏర్పాటు చేశారు. 32 మంది బాలికలతో అందరికీ యూనిఫామ్‌లో గైడ్స్ కెప్టెన్ పి.పద్మ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ ఎంవీవీ సత్యనారాయణ పాల్గొని యూనిట్ సక్రమ నిర్వహణకు సలహాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఎస్ఎస్ బేగం ప్రతి నెలా పాఠశాలకు వచ్చి ట్రెనింగ్ ఇస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాయిబాబా, స్కౌట్ అధికారి రాఘవేంద్ర, ఉపాధ్యాయులు రామలక్ష్మి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పంచారామ క్షేత్రంలో పూజలు

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రం బాలాత్రిపుర సుందరి సమేత కుమారా రామభీమేశ్వర స్వామి ఆలయంలో ఈఓ బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో మంగళవారం మార్గశిర మాస ప్రారంభ పూజలు చేశారు. కార్తిక మాసం ముగియడంతో స్వామి, అమ్మవార్లకు అలంకరించిన జటాజూటం, బంగారు కిరీటాలను ఆలయ పండితులు పూజల అనంతరం తీసి బ్యాంకు లాకర్‌లో భద్రపరిచారు. స్వామివారికి పిఠాపురం మహారాజా గోత్రనామాలతో అభిషేకాలు, పూజలు చేశారు. అలాగే అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు.

అపార్‌పై అవగాహన



కరప హైస్కూలులో అపార్‌పై అవగాహన కల్పిస్తున్న ఎంఈఓలు

కరప: మండల పరిధిలో పాఠశాలలన్నింటిలో అపార్ (ఆటోమేటెడ్ పర్మెనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) కార్యక్రమాన్ని సకాలంలో పూర్తిచేయాలని ఎంఈఓ కె.బుల్లికృష్ణవేణి, పి.సత్యనారాయణ కోరారు. స్థానిక నక్కా సూర్యనారాయణ మూర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం మెగా పీటీఎం (మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) సమావేశంలో వారు మాట్లాడారు. విద్యార్థి ఆధార్ కార్డులో తప్పొప్పులు ఏమైనా ఉంటే ఆధార్ అప్‌డేషన్ చేయించాలన్నారు. ఆధార్‌లో ఏమైనా పొరపాట్లు ఉంటే భవిష్యత్‌లో ఎదురయ్యే ఇబ్బందులను వివరించారు. అకడమిక్ విషయాలపై హెచ్‌ఎంలు చేయాల్సిన పెండింగ్ పనులను వివరించి, వెంటనే పూర్తిచేయాలని ఎంఈఓలు అవగాహన కల్పించారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు, తల్లిదండ్రులు, సీఆర్పీలు పి.రాజు, పి.సత్యనారాయణ, బి.సారాకుమారి, వై.నాగలక్ష్మి, పి.సునీత తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై ఆక్రమణల తొలగింపు



ట్రాఫిక్-1 సీఐ నూనె రమేష్ ఆధ్వర్యంలో ఆక్రమణలు తొలగిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది

బోట్‌క్లబ్: నగరంలోని పలు ప్రాంతాల్లో దుకాణ యజమానులు, పలు ప్రాంతాల్లో తోపుడుబళ్ల వ్యాపారులు రహదారిని సైతం ఆక్రమించుకుని వ్యాపారం చేస్తున్నారు. దీనిపై సోమవారం సాక్షిలో 'హద్దుల్లేని అతిక్రమణ' పేరుతో ప్రచురితమైన కథనానికి ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. రోడ్డుపై ఉన్న ఆక్రమణలు తొలగించారు. ట్రాఫిక్ -1 సీఐ నూనె రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఆక్రమణలు తొలగించారు. దీంతో రోడ్డు విశాలంగా ఉండడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. ఎప్పటి నుంచో ఈ ప్రాంతాల్లో రహదారి ఆక్రమణ వల్ల స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఆక్రమణలు తొలగించడంతో వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కాకినాడ అధికారుల ఫోన్ నెంబర్లు

మున్సిపల్ అధికారులు	
కమిషనర్	9100945696
అదనపు కమిషనర్	9849907096
డిప్యూటీ కమిషనర్	9949921555
ఏసీపీ	9989743049
ఎంహెచ్‌వో	9949432320
ఎస్‌ఈ	9959988639
మేనేజర్	7093519888
టీపీఆర్వో	9701385284
అకౌంట్ ఆఫీసర్	9849907084
సిటీ మిషన్ మేనేజర్	7901610084
పంచాయతీ అధికారుల ఫోన్ నెంబర్లు	
డివిజనల్ పంచాయతీ అధికారి	9849903188
ఫుడ్ ఇన్‌స్పెక్టర్	9494297564
ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ	9100121109
జిల్లా వ్యవసాయశాఖాధికారి	8331056483
దేవదాయశాఖ	9290145126
డివిజన్ ఇన్‌స్పెక్టర్	
గృహ నిర్మాణశాఖ డీఈ	7093930577
పశుసంవర్ధకశాఖ జేడీ	9989932835
డీసీసీబీ జీయం	8341208227
జిల్లా సహకారశాఖ అధికారి	9100109168
జీజీహెచ్‌లో ముఖ్యమైన ఫోన్ నంబర్లు	
సూపరింటెండెంట్	98499 03870, 0884 2302001
సీఎస్ ఆర్ఎంవో	98499 03871
డీసీఎస్ ఆర్ఎంవో	98499 03871
ఆర్ఎంవో	0884 2302003
డిప్యూటీ కలెక్టర్, అడ్మినిస్ట్రేటర్	0884 2302002
అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)	98499 03873, 0884 2302004
పోలీస్ అవుట్‌పోస్ట్	83329 57924
అత్యవసర విభాగం	0884 2302021
బ్లడ్ బ్యాంక్	0884 2302009
మెడికల్ రికార్డ్స్ సెక్షన్ (ఎంఆర్‌డీ)	0884 2302018

కరప మండల అధికారుల ఫోన్‌నంబర్లు

ఎంపీడీఓ	9346790319
తహసీల్దార్	9849903908
ఈఓ పీఆర్ ఆర్డీ	9849352293
మండల ఇంజనీరింగ్ అధికారి	8886865417
మండల వ్యవసాయాధికారి	8331056589
ఎంఈఓ-1	8008293994
ఎంఈఓ-2	8919940656
హౌసింగ్ ఏఈఈ	7093930450
ఉపాధిపథకం ఏపీఓ	7093998259
వెలుగు ఏపీఓం	9959989273
ఎలక్ట్రికల్ ఏఈ	9440812638
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	9603007219
ఇరిగేషన్ ఏఈఈ	9704651826
డ్రెయినేజీశాఖ ఏఈఈ	9963744219
ఆర్‌అండ్‌బి ఏఈఈ	9440818530
కరప పీహెచ్‌సీ డాక్టర్	8096940176
వేళంగి పీహెచ్‌సీ డాక్టర్	9962553545
పశుసంవర్ధకశాఖ ఏడీఏ	9490047668
నడకుదురు వెటర్నరీడాక్టర్	9652547579
వేళంగి వెటర్నరీ డాక్టర్	8332973558
అరట్లకట్ట వెటర్నరీ డాక్టర్	9494671642
ఫిషరీస్ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్	9704512131
ఐసీడీఎస్ సూపర్‌వైజర్	9492600313
కరప ఎస్ఐ	9440796557
తాళ్లరేవు ఎక్సైజు సీఐ	9440902407

సమాచారం

పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల	0884-2379480
జేఎన్‌టీయూ కళాశాల	0884-23800823
జిల్లా ఉపాధి కార్యాలయం	0884-2373270
ఐటీఐ కళాశాల	0884-2348182
ఏయూ దూరవిద్యాకేంద్ర	0884-2383788
జిల్లా రవాణాశాఖాధికారి	9154294104
జిల్లా విద్యాశాఖాధికారి	9849909104
స్కిల్ డవలప్‌మెంట్ కార్యాలయం	8500885866

దివ్యాంగులను ప్రోత్సహించాలి

కరప: దివ్యాంగుల పట్ల వివక్ష చూపకుండా వారిలో మనోధైర్యాన్ని నింపితే అన్ని రంగాలలో రాణిస్తారని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు టి.ఆదిలక్ష్మి పేర్కొన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక నక్కా సూర్యనారాయణమూర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రంతో మండల విద్యాశాఖ నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. చిన్నారులలో ఉండే ప్రతిభను గుర్తించి, తగిన విధంగా ప్రోత్సహిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఎంఈఓ-2 పి.సత్యనారాయణ మాట్లాడుతూ విభిన్న అవసరాలు ఉన్న చిన్నారుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగుల ప్రత్యేక అవసరాలు గుర్తించి, వారికి అందిస్తున్న సేవలను వివరించారు. దివ్యాంగులను చులకన భావంతో చూడవద్దని, వారితో అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో పాల్గొన్న దివ్యాంగులందరికీ బహుమతులు అందజేశారు. హెచ్ఎం ఎం.శ్రీనివాస్, భవితకేంద్రం సిబ్బంది కె.స్వాతి, ఎస్.మల్లేశ్వరి, వి.రాయ్, డి.తనూజ తదితరులు పాల్గొన్నారు.



కరప భవిత కేంద్రంలో జరిగిన ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

మెప్మా ఆధ్వర్యంలో..

కాకినాడ సిటీ: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని మంగళవారం నగరపాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో స్థానిక రామకృష్ణారావుపేట మార్కెట్ కమ్యూనిటీ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెప్మా పీడీ బి.ప్రియంవద, టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ కె.శైలజ హాజరయ్యారు. అతిథులు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల మధ్య గడపడం చాలా అదృష్టమన్నారు. మీరంతా మీ రంగాల్లో ప్రతిభ కనబరిచి మరింత ముందుకు వెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులను, వీరికి రుణాలు మంజూరు చేసిన బ్యాంక్ మేనేజర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు, యూపీఏ సెక్షన్ అధికారి సతీష్, సీవో సునీత, ఆర్పీలు పాల్గొన్నారు.



విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో పాల్గొన్న మెప్మా పీడీ ప్రియంవద

ఆసరా కల్పించాలి

కాకినాడ రూరల్: విభిన్న ప్రతిభావంతుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరా కల్పించి ప్రోత్సహించాలని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో మంగళవారం అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్‌నాయుడు, రెడ్నం రాజా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రమణయ్యపేటలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న అడబాల ట్రస్ట్ సభ్యులు

కుచ్చులొచ్చాయ్.. పిచ్చుకలూ రారండోయ్!



ఆర్టీఓ కార్యాలయం రోడ్డులో ఆటో వద్ద వరి కుచ్చులను కొనుగోలు చేస్తున్న పక్షి ప్రేమికులు

కాకినాడ రూరల్: పక్షి ప్రేమికుల కోసం వరి కుచ్చులు అందుబాటులోకి వచ్చాయి. ఖరీఫ్ సీజన్ ముగింపు దశలో వరి కుచ్చులు సిద్ధం చేసి కాకినాడలో విక్రయిస్తున్నారు. ఆటోకు చుట్టూ వరి కుచ్చులు కట్టుకుని తాళ్లరేవు మండలం జి.వేమవరం గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ అనే వ్యక్తి కాకినాడ ఆర్టీఓ కార్యాలయం రోడ్డులో మంగళవారం విక్రయించారు. పలువురు జంతు ప్రేమికులు తమ ఇంటి వద్ద వరి కుచ్చులు వేలాడదీసేందుకు కొనుగోలు చేసుకున్నారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్, రబీ సీజన్‌లో వరికంకులతో కుచ్చులు కట్టి విక్రయించి జీవనోపాధి పొందుతున్నామన్నారు. ఒక్కో కుచ్చు రూ.200 నుంచి 250 వరకు విక్రయిస్తున్నట్టు తెలిపారు. పిచ్చుకల కోసం ఎక్కువగా తీసుకుంటున్నారని తెలిపారు.

కాంస్య పతక విజేతకు అభినందన



కానిస్టేబుల్ అబ్రహంను అభినందిస్తున్న ఏపీఎస్పీ కమాండెంట్ దీపిక

కాకినాడ రూరల్: నాగాలాండ్ రాష్ట్రం ధీమాపూర్‌లో అస్సాం రైఫిల్స్ నిర్వహించిన 25వ అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీల్లోని బిగిల్ కాల్ పోటీలో కాంస్య పతకం సాధించిన ఏపీఎస్పీ హెడ్ కానిస్టేబుల్ ఎస్.అబ్రహంను కమాండెంట్ ఎం.దీపక అభినందించారు. బ్యాండ్ పోటీల్లో వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి మొత్తం 24 బృందాలు పాల్గొనగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ బిగిల్ టీమ్ కాంస్య పతకం సాధించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

బాలాజీచెరువు: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని నేషనల్ గ్రీన్ కోర్ కన్వీనర్ కేసరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. నేషనల్ గ్రీన్ కోర్, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఎంఎస్ఎన్ చార్టీస్ పాఠశాలలో పర్యావరణ సైన్స్ కాంగ్రెస్-24 నిర్వహించారు. ఈ పోటీలకు 56 పాఠశాలల నుంచి 187 మంది విద్యార్థులు పాల్గొనగా వీరిలో ప్రతిభ చూపిన వారికి కాకినాడ డీవైఈఓ నాయుడు వెంకటేశ్వరరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీ రమణమూర్తి, వీరభద్రరావు, కిరణ్, రామకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేసిన అధికారులు